ప్రజాశక్తి

మంగళవారం 23 జనవరి 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి

కన్నీటి కష్టాలు తీర్చేరా..?

2023 ఖరీఫ్‌లో వర్షాభావం నెలకొంది. మెట్ట రైతులే కాకుండా ఆయకట్టు రైతులకు ఈ ఏడాది నీటి కష్టాలు తప్పడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మంగళవారం నాడు పర్యటన జరుగుతున్న ఉరవకొండ నియోజకవర్గంలోనూ ఆయకట్టు రైతులు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. లక్షలు పెట్టుబడులు పెట్టిన మిర్చి రైతులకు నీరు

లేక పెద్దఎత్తున నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటువంటి తరుణంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వారి బాధలు, కష్టాలు తీర్చే తీపి మాట ఏదైనా చెబుతారా అని ప్రజలు, రైతులు ఎదురు చూస్తున్నారు.

మిగతా 3లో

- సంక్రాంతికీ అందని పరిహారం
- హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు ఎక్కడివక్కడే..
- నేడు ఉరవకొండలోనైనా సిఎం హామీలపై స్పందిస్తారా..?
- నేడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉరవకొండకు రాక

నేడు ముఖ్యమంత్రి పర్యటన

వార్త 3లో

అనంత జిల్లా ఓటర్లు

19,94,544

పురుషులు : 9,88,176
మహిళలు : 10,06,123
థర్డ్ జెండర్స్ : 245

శ్రీసత్యసాయి జిల్లా ఓటర్లు

13,91,628

పురుషులు : 6,94,446,
మహిళలు : 6,97,119,
థర్డ్‌జెండర్స్ : 63

వార్త 12లో

అంగన్‌వాడీలపై బెదిరింపులు, అక్రమ అరెస్టులను నిరసిస్తూ అనంతపురంలో రాస్తారోకో చేస్తున్న సిపిఎం, ప్రజాసంఘాలనాయకులు

వార్త 3లో

సమ్మె అణిచివేతపై సిపిఎం ఆగ్రహం

పెనుకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో బైఠాయించిన సిఐటియు నాయకులు, అంగన్వాడీలు

అంగన్వాడీలకు మద్దతుగా

24న రాష్ట్రబంద్ : సిఐటియు

ప్రజాశక్తి-పెనుకొండ

అంగన్వాడీలకు మద్దతుగా ఈ నెల 24వ తేదీ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు కార్మిక సంఘాలు రాష్ట్ర బంద్‌కు పిలుపు నిచ్చినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. పట్టణంలో సోమవారం సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి సిఐ కార్యాల యానికి తరలించారు. రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలు సమస్యల పరిష్కారం కోసం 42 రోజులుగా సమ్మెలో ఉన్నారన్నారు. వారి డిమాండ్లకు మద్దతుగా ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాలను సిఎం జగన్‌కి సమర్పించడానికి విజయవాడ వెళ్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం పైశాచికంగా పోలీసు లతో దాడి చేయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని తెల్లవారుజామున పోలీసులు కూల్చేశారన్నారు. దీక్ష చేస్తున్న నాయకులను దూర ప్రాంతాలకు తరలించి నిర్బంధించారన్నారు. మహిళలను మగ పోలీసులు అరెస్టు చేసి తరలించడం దుర్మార్గమ న్నారు. మహిళా కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంగన్వాడీలకు సంఘీభావంగా రాష్ట్ర బంద్ చేయడం అవసరమని రాష్ట్ర అఖిలపక్ష కార్మిక సంఘాలు నిర్ణయించాయని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు బావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం పంచాయతీలో ప్రచారంలో పాల్గొన్న ఉషశ్రీచరణ్‌రెడ్డి

సిఎం జగన్‌తోనే ఎపి అభివృద్ధి

కొండాపురం పంచాయతీలో ఉషశ్రీచరణ్‌రెడ్డి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

సిఎం జగన్‌తోనే ఎపిలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండల పరిధిలోని కొండాపురం గ్రామపంచాయతీ మల్లెల, రాంపురం, కామగానిపల్లి, చింతమానుపల్లి, చలమయ్య గారిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గడప గడపకూ వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైసిపి ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని వచ్చే, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఉషశ్రీచరణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామంలో బాణసంచా పేల్చి, పూలమాలలు వేసి హారతులు పట్టి చరణ్‌రెడ్డికి వైసిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో గోవిందరెడ్డి, కోరేవాండ్లపల్లి రమణారెడ్డి, ఉప సర్పంచి రాజారెడ్డి, పాటూరి శంకర్‌రెడ్డి, ఎంపిటిసి జయచంద్రరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, మల్లెల ఆచారి, అంగడి నారాయణరెడ్డి, నాగార్జునరెడ్డి, నాగరాజు, అశోక్‌రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పాల్తూరు శ్రీమంతులు దండిన శివానంద దంపతులు

దండిన శివానంద దంపతులు

ప్రజాశక్తి-ఉరవకొండ

పుట్టిన ఊరు మనకేంతో ఇచ్చింది తిరిగి కొంతైనా ఆ ఊరుకు ఇవ్వాలనే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నారు.. దండిన సులోచన శివానంద దంపతులు. వారి సొంతగ్రామం విడపనకల్లు మండలం పాల్తూరులో లక్షలాది రూపాయలు వెచ్చించి పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. విద్య, వైద్యం, దేవాలయాలు, సాంఘిక రంగాల్లో పలు సేవా కార్యక్రమాలకు తనవంతు తోడ్పాటును అందించి ఊరికి ఉపకారిగా నిలుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో విద్యాభివృద్ధికి తన వంతు చేయూతనందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు నిర్మించడానికి లక్షలాది రూపాయలు విలువజేసే తన సొంత భూమి ఒక ఎకరాను విరాళంగా ఇచ్చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గదులు నిర్మించడానికి లక్షలాది రూపాయల ఆర్థిక సాయం అందించారు. విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటి వసతి కల్పించేందుకు ఆర్‌వో ప్లాంట్ కూడా ఏర్పాటు చేశారు. బాగా చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి సంవత్సరానికి ఒకసారి ఒక్కొక్క విద్యార్థికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహిస్తున్నారు. కర్నాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న సొంత గ్రామమైన పాల్తూరుతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల కోసం గ్రామంలోనే ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేయడానికి లక్షలాది రూపాయలు విలువజేసే రెండు ఎకరాల పొలాన్ని ఉచితంగా ఇచ్చారు. ప్రతినెలా చికిత్సల నిమిత్తం వచ్చే గర్భిణులకు ఉచితంగా అన్నదానం చేస్తూ మహిళల ప్రజల మన్ననలు పొందుతున్నారు. పాల్తూరు గ్రామంలో కడ్లే గౌరమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, చర్చిల నిర్మాణాలకు ఆర్థిక సాయం అందించారు. విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో ఆర్డీటీ ఎస్సీ కాలనీలో దాదాపు 85 నిర్మించుకోవడానికి ముందుకు రావడంతో ఒక్కొక్క ఇంటికి తనవంతుగా రూ.6000 చొప్పున దాదాపు 80 ఇళ్లకు 3.50 లక్షలను లబ్ధిదారుని వాటిగా చెల్లించారు.

గ్రామాభివృద్ధికి తోడ్పాటు

వీరశైవ లింగాయత్ అభివృద్ధికి కృషి

దండిన శివానంద చేస్తున్న సేవలను గుర్తించిన వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా దండిన సులోచనమ్మను ఎన్నిక చేశారు. అఖిలభారత వీరశైవ లింగాయత్ మహాసభ ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ అధ్యక్షులుగానూ దండిన శివానందను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. భవిష్యత్తులో వీరశైవ లింగాయతులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని దండిన శివానంద దంపతులు తెలియజేస్తున్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎస్పీ

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో గట్టి భద్రత ఏర్పాట్లను నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని సెక్టర్ ఇన్‌ఛార్జి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి 23న మంగళవారం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో ఉరవకొండకు వెళతారన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టిందని ఎస్పీ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తుకు విచ్చేసిన పోలీసు అధికారులకు, సిబ్బందితో పుట్టపర్తి లోని సాయి ఆరామంలో సోమవారం సమావేశం నిర్వహించారు. సెక్టర్ ఇన్‌ఛార్జి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. సత్య సాయి విమానాశ్రయం ప్రాంతాలతో పాటు, వై జంక్షన్ ధర్మశాల రామాలయం, ప్రశాంతి పెట్రోల్ బంక్, ధర్మశాల ఎంట్రీ పాయింట్ కర్ణాటక నాగేపల్లి గణేష్ సర్కిల్, బీడుపల్లి, సూపర్ స్పెషాలిటీ, ప్రాంతాలలో ఎక్కడెక్కడ బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విష్ణు, ఆర్డీవో భాగ్యరేఖ, ఎఆర్ డిఎస్పీ విజయ్ కుమార్, డిఎస్పీలు వాసుదేవన్, , హుస్సేన్ పీరా, శ్రీలత, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిఐలు కొండారెడ్డి రాగిరి రామయ్య, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

సిఎం జగన పర్యటన పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

సిఎం జగన్ పర్యటనను

అడ్డుకుంటాం

ప్రజాశక్తి-రాయదుర్గం

అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై సిఎం జగన్‌ను తీరును సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆందోళన చేస్తున్న అంగన్వా డీలపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించడాన్ని ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించా లని పిలుపునిచ్చారు. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడుతూ ఉద్యోగాల నుంచి తొలగిస్తామంటూ హెచ్చరిక జారీ చేయడం సిగ్గు చేటన్నారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ మంగళవారం ఉరవకొండలో సిఎం జగన్ పర్యటనను సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని మెయిన్ బజార్‌లో సోమవారం మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రసన్న గణపతి పూజ నిర్వహించి వేద మంత్రోచ్ఛారణ, పూజల అనంతరం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ రోజునే, ఇక్కడ రామాయణ కావ్యం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే పట్టణం కోటలో వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనులను పూర్తి చేసి రాజకీయాలకు అతీతంగా వాల్మీకులందరూ కలిసి ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం సమితి తరపున పట్టణంలోని గుగ్గరట్టి ప్రాంతానికి చెందిన నిరుపేద ముస్లిం ఫజిల్ వివాహ ఖర్చులకు ఆమె తల్లి హసీనాబీకు రూ. 5,100 అందజేశారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కార్యదర్శి నారాయణస్వామి, కోశాధికారి బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి రఘు, సలహాదారు రాజప్ప, సభ్యులు మహర్షి విగ్రహ దాతలు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి నాయకులు

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

రొద్దం : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రొద్దం సర్పంచి రూపా, ఎంపిపి చంద్రశేఖర్, ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, ఐఒఆర్‌డి కేశవరెడ్డి, ఎంఇఒ భాగ్యలక్ష్మి, ఎపికె విశ్వనాథ్ శంకర్ సూచించారు. మండల పరిధిలోని రొద్దం, నల్లూరు, గ్రామ పంచాయతీల్లో సోమవారం 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నీరుగంటి వేణుగోపాల్, నారాయ ణరెడ్డి గంగాధరప్ప, రవిశంకర్, పవన్, తిప్పేస్వామి, రాజు, ప్రజలు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

సమ్మె అణచివేతపై సిపిఎం ఆగ్రహం

◆ అనంతలో రాస్తారోకో

◆ సిపిఎం ప్రజాసంఘాల నేతలు అరెస్టు

◆ ప్రభుత్వానికి పతనం తప్పదు

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం నియతృత్వ ధోరణితో అణిచివేసేలా విజయవాడలో చేపట్టిన దీక్షలను భగ్నం చేయడం, అక్రమ అరెస్టులు, దీక్షా శిబిరాల తొలగింపు చర్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ అనంతపురం టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద సోమవారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, వి.సావిత్రి, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు. రోడ్డుపై బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని నాయకులను బలవంతంగా అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో సిపిఎం నాయకులు పోలీసుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం కొనసాగింది. పోలీసులు బలవంతంగా సిపిఎం నాయకులను అరెస్టు చేసి రెండవ పట్టణ పోలీస్ సేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియతంతృ ధోరణి అనుసరిస్తూ కార్మికుల పోరాటాలను అణచివేస్తోందన్నారు. ఇలాంటి చర్యలతో భవిష్యత్‌లో పోరాటాలు చేయకూడదన్న కుట్రలతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. అంగన్‌వాడీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 43 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కరించాల్సిన ప్రభుత్వం బెదిరింపులకు దిగుతూ సమ్మెను విరమింపజేయాలని చూడటం దుర్మార్గంగా ఉందన్నారు. సమ్మెలో ఉన్నవారిని తొలగిస్తామంటూ ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా నియంతలా వ్యవహరిస్తున్నారని, రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. విజయవాడలో దీక్షా చేపట్టిన కార్మికులను తెల్లవారు జామున పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించి, శిబిరాన్ని తొలగించి తీవ్ర భయాందోళనకు గురి చేయడం దేనికి సంకేతం అన్నారు. కార్మిక సంఘాల నేతల ఇళ్ల వద్దకే వెళ్లి అరెస్టులు చేయడం దారుణంగా ఉందన్నారు. మహిళా కార్మికులను మగ పోలీసులు ఇష్టమొచ్చినట్లు లాగేస్తూ పడేయడం, తోయడం, అరెస్టు చేయడం చూస్తుంటే ప్రభుత్వం ఎంత నిరంకుశంగా వ్యవహరిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ ఆలోచించుకోవాలన్నారు. ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేసే చర్యల వల్ల పలువురు అంగన్‌వాడీలు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారన్నారు. అంగన్‌వాడీలకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి అంగన్‌వాడీలకు వేతనాలు పెంపుదల చేసి, సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మన్నీల రామాంజినేయులు, నాయకులు ప్రకాష్, ముస్కిన్, వలి, సురేష్, ఇర్ఫాన్, ముత్తుజా, లక్ష్మీనారాయణ, రామాంజినమ్మ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రాజు, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ ఛైర్మన్ సాకే హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసేలా బెదిరింపులు..!

◆ గుత్తిలో నలుగురు అంగన్‌వాడీలకు అస్వస్థత ◆ అనంతలో ఒకరు ఆత్మహత్యాయత్నం



గుత్తిలో అస్వస్థతకు గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిరంకుశ వైఖరితో బెదిరింపులకు దిగుతోంది. ఉద్యోగాలను తొలగించేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో అంగన్‌వాడీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గుత్తిలో నలుగురు అంగన్‌వాడీలు స్పృహ తప్పి కింద పడ్డారు. అనంతపురంలో ఓ అంగన్‌వాడీ హెల్పర్ ఉద్యోగం పోతుందేమో అన్న ఆందోళనతో ఆత్మహత్యకు యత్నించింది.

గుత్తి : సమ్మె తాత్కాలిక వాయిదా నేపథ్యంలో గుత్తి ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీలు విధుల్లోకి చేరేందుకు సోమవారం ఉదయం గుత్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఢిల్లేశ్వరి వారిని భయభ్రాంతులకు గురి చేసేలా మాట్లాడారు. భవిష్యత్తులో సమ్మెలోకి వెళ్లమని పేపర్‌పై రాసి ఇవ్వాలన్నారు. దీంతో పాటు భవిష్యత్తులోనూ మీకు ఇబ్బందులు తప్పవనేలా మాట్లాడారు. దీంతో అంగన్‌వాడీలు ఆందోళనతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ క్రమంలో అక్కడున్న పామిడి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్త జయంతి స్పృహ తప్పి కింద పడిపోయింది.. అక్కడే ఉన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కసాపురం రమేష్, మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జునలు ఆమెను హుటాహుటిన గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన జయంతిని చూసేందుకు వెళ్లిన పామిడి సెక్టార్ పరిధిలోని పి.కొత్తపల్లికి చెందిన సావిత్రి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు రేష్మా, పామిడి అంగన్వాడీ 4వ కేంద్రానికి చెందిన వి.యశోదలు ఆసుపత్రిలో కళ్లు తిరిగి కిందపడ్డారు. వెంటనే ఆసుపత్రికి సిబ్బంది వారికి చికిత్సలు అందించారు.

అంగన్‌వాడీ హెల్పర్ ఆత్మహత్యాయత్నం

అనంతపురం కలెక్టరేట్ : అంగన్ వాడీలను తొలగిస్తా మంటూ ఉత్తర్వులు జారీ చేయడం, అధికారులు ఇళ్లకే వచ్చి నోటీసులు ఇవ్వడంతో మనస్తా పానికి గురైన అంగన్‌వాడీ హెల్పర్ అనంత పురంలో ఆత్మ హత్యకు యత్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అనంతపురం రాణినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్‌గా సరిత పని చేస్తున్నారు. ఈమెకు భర్త లేడు. ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ భారం ఈమెపైనే ఉంది. కాగా ప్రభుత్వం అంగన్‌వాడీలను విధులను తొలగిస్తామనే పదేపదే బెదిరింపులకు పాల్పడడంతో సరిత తీవ్ర ఆందోళనకు గురైంది. ఉద్యోగం పోతే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలన్న ఆందోళనను తట్టుకోలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో సూపర్ వాస్మోయిల్ తాగింది. గమనించిన స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు ఐసియులో చికిత్సలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కార్మిక, మహిళా, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు ఆసుపత్రిలో ఆమెను పరామర్శించారు. టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి వైకుంఠ ప్రభాకర్ చౌదరి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజినమ్మ, జనసేన నాయకురాలు పెండ్యాల శ్రీలత, టిడిపి నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర నాయకురాలు స్వప్న, డిష్.నాగరాజు తదితరులు పరామర్శించారు. ప్రభుత్వ బెదిరింపులకు ఎవరూ అధైర్య పడొద్దని, అండగా ఉంటామని భరోసానిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న ఈ బెదిరింపులకు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి.సావిత్రి హెచ్చరించారు.

అంగన్‌వాడీ హెల్పర్‌ను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న వి.సావిత్రి

బాధితురాలిని పరామర్శిస్తున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి

క'న్నీటి'కష్టాలు తీర్చేరా..?

సంక్రాంతికీ అందని పరిహారం

హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు ఎక్కడివక్కడే..

నేడు ఉరవకొండలోనైనా సిఎం హామీలపై స్పందిస్తారా.?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో 65 వేల ఎకరాల్లో మిర్చి పంటను ఆయకట్టు కింద రైతులు సాగు చేశారు. వర్షాభావంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, హంద్రీనీవా రెండింటికీ పూర్తి స్థాయిలో నీరు రాకపోవడంతో పంటలు కాపాడుకోవడం ఇబ్బందికరంగా మారింది. నష్టపోతున్న వారిలో ప్రధానంగా కౌలు రైతులున్నారు. వీరిని ఆదుకునే చర్యలపై ప్రభుత్వం ఏమైనా స్పందిస్తుందా అని ఎదురు చూస్తున్నారు. అదే విధంగా వర్షాధారం కింద సాగు చేసిన రైతుల పరిస్థితి అదే రకంగా ఉంది. అనంతపురం జిల్లా వరకు చూసుకుంటే అధికారులు తయారు చేసిన అంచనా ప్రకారమే 1.79 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. దీనికి రూ.251.20 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అవుతుందన్న అంచనాలు రూపొందించారు. దీన్ని సంక్రాంతి పండుగలోపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు ప్రకటనలూ వెలువడినా, ఇంత వరకు అందలేదు. మరికొద్ది రోజుల్లో సార్వత్రికె ఎన్నికలు కూడా రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందా లేదా అన్న మీమాంస రైతుల్లో నెలకుంది.

హంద్రీనీవా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..!

హంద్రీనీవా ప్రాజెక్టు పనులు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ప్రతిపక్షంలో ఉండగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉరవకొండకు సాగునీటిని అందించే మొదటి విడతలోని డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం పూర్తి చేస్తామని హామీనిచ్చారు. ఈ నాలుగున్నరేళ్లలోనూ ఆ పనులు ముందుకు సాగిన దాఖలాల్లేవు. ఇక హంద్రీనీవా ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచే పనులు కూడా టెండర్ దశలోనే ఆగిపోయింది. ఉరవకొండ నియోజకవర్గంలో బిందుసేద్యం ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీటిని అందించే సిఎల్‌డిపి పథకం పనులు ఆగిపోయి ఉన్నాయి. 2019కి ముందు కొంత వరకు ప్రారంభమై ఉన్న పనులు ఇప్పుడు ఆగిపోయి ఉన్నాయి. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకే ఆగిపోయి ఉన్నాయి. దీన్ని క్లియర్ చేసే పనులు ఇప్పటికీ పూర్తవ లేదు. ఇప్పటికైనా దీనిపై ప్రభుత్వ వైఖరి ఏమిటన్నది స్పష్టం చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

పటిష్ట చర్యలు చేపట్టండి : డిఐజి

ప్రజాశక్తి-ఉరవకొండ

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలను చేపట్టాలని అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఉరవకొండలో ఏర్పాట్లను ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. పర్యటనా ప్రాంతాలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్, పబ్లిక్ మీటింగ్ ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి తగు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ రహదారికి ఆనుకుని బహిరంగ సభ నిర్వహిస్తుండటంతో ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లపై పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న డిఐజి, ఎస్పీ

రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

అంగన్వాడీలు, వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 24వ తేదీన నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ లక్షా ఐదువేల మంది అంగన్వాడీలు తమ జీతభత్యాలు, పనిభారాలు తదితర సమస్యలపై సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో 42 రోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు. వారి డిమాండ్లకు మద్దతుగా ప్రజలనుండి సేకరించిన కోటి సంతకాలను జగనన్నకి సమర్పించడానికి విజయవాడ వస్తున్న అంగన్వాడీలపై పాశవికంగా పోలీసులతో దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అత్యంత నిరంకుశమైనదన్నారు. పైగా నిరవధిక నిరాహారదీక్షలు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు నిరాహారదీక్ష శిబిరాన్ని కూల్చారని దీక్షలు చేస్తున్న నాయకులను దూరప్రాంతాలకు తరలించి నిర్బంధించారని అన్నారు. వారి ఆరోగ్యాన్నికూడా పట్టించుకోలేదని. కరెంటు తీసివేసి ఆడవాళ్ళను సైతం మగ పోలీసులే అరెస్టు చేసి అరగంట పాటు యుద్ధభూమిని తలపించేలా ప్రవర్తించారని విమర్శించారు. దీక్షలకు మద్దతుగా పాల్గొన్న సుమారు 2 వేల మంది అరెస్టుచేసి మచిలీపట్నం, నూజివీడు తదితర సుదూర ప్రాంతాలకు తరలించారని అన్నారు. మహిళా కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ పాశవిక విధానానికి వ్యతిరేకంగా, బాధిత అంగన్వాడీలకు సంఘీభావంగా రాష్ట్ర బంద్ చేయడం అవసరమని రాష్ట్ర అఖిలపక్ష, ట్రేడ్ యూనియన్లు భావించాయని అన్నారు. 24 న రాష్ట్ర బంద్ జయప్రదం చేయడం ద్వారా నిరంకుశ రాష్ట్ర ప్రభుత్వం పట్ల తగిన ప్రతిఘటనను ప్రదర్శించాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ వర్గాల ప్రజలు సహకరించాలని బంద్‌ను జయప్రదం చేయాలని ఈఎస్ వెంకటేష్ కోరారు.

ముదిగుబ్బ : అంగన్వాడీల సమస్యలపై ఈనెల 24న నిర్వహించే రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు దిల్షాద్, మండల నాయకులు ఆటో పెద్దన్న కోరారు. అంగన్వాడీల సమస్యలు తీర్చేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తేలేదని ఈసందర్భంగా వారు అన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కార్మికులకు ఇళ్లస్థలాలు ఇవ్వండి

ఓబుళదేవర చెరువు : మండలం లోని భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రామనాథరెడ్డికి సోమవారం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని భవన నిర్మాణ కార్మికులకు ఇంటి పట్టాతో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు, కుళ్లాయప్ప, సూరి, కేశవ, రవి, నరసింహులు, లక్ష్మీనారాయణ, గంగాద్రి, శ్రీనివాసులు, గంగులప్ప, శేఖర తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు విడుదల

తనకల్లు : మండల కేంద్రంలో సోమవారం ఆల్ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర పోస్టర్లను బంజారాసంఘం నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన అనంతపురం పట్టణంలో జరిగే రథయాత్ర బంజారా భవన్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా సాగి నాయక్ నగర్ వద్ద ముగుస్తుందన్నారు. మండలంలో గల తండాల్లో ఉన్న బంజారాలు ఈ రథయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షులు మూడే ఉత్తన్న నాయక్, సర్పంచి మూడేకాంతమ్మ, మూడే శ్రీరామ్ నాయక్, ప్రభాకర్ నాయక్, కొర్ర నాగభూషణ్ నాయక్, కొర్ర వీరా నాయక్, బి. రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని ఆదుకోవాలి

ఓబుళదేవర చెరువు : మండల కేంద్రం లో బీసీ కాలనీ లో ఉండే భవన నిర్మాణ కార్మికుడు వెంకటేష్ పని నిమిత్తం వెళ్లేసమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని, బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రామచంద్ర, సిపిఐ మండలకార్యదర్శి చలపతి సహాయకార్యదర్శి సుధాకర్, రమణ తదితరులు బాధితుడు వెంకటేష్‌ను సోమవారం పరామర్శించారు.

ఉచిత వివాహాల పోస్టర్లు విడుదల

ఓబుళదేవరచెరువు : జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14న శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి ఆలయ ఆవరణలో నిర్వహించే ఉచిత వివాహాలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.రామనాథరెడ్డి చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్ సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో 11 జంటల పేద వధూవరులకు నూతన వస్త్రాలు, మంగళసూత్రాలు తదితర సౌకర్యాలు కల్పించి ఉచితంగా వివాహాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ నాగేంద్ర, మండల సర్వేయర్ ఈశ్వర్, పూజారి పంచరత్న సురేష్ శర్మ, వీఆర్వోలు లోకేశ్వరి, శ్రీలత, గంగాధర్, సచివాలయం సర్వేయర్ వీణా,యువసేవకుడు మల్లెల రమేష్, ఉత్తమరెడ్డి, కిష్టప్ప, జోగి శ్రీదేవి ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ముగిసిన షటిల్ టోర్నీ

ప్రజాశక్తి- పరిగి

మండలంలోని సేవామందిర్ లింగన్న క్రీడా ప్రాంగణంలో సేవ మందిర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నీ సోమవారం ముగిసింది. ఈ టోర్నీలో పది జట్లు పాల్గొన్నాయి. మూడు రోజులు జరిగిన ఈ టోర్నీలో భాగంగా సోమవారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆదినారాయణ, నారాయణస్వామి జట్టుతో హరికుమార్ రమేష్ జట్టు తలపడింది. ఈ పోటీలో హరికుమార్ రమేష్ జట్టు విన్నర్‌గా నిలిచారు. ఫైనల్ లో గెలుపొందిన జట్టుకు షీల్డ్ తో పాటు పతకాన్ని టోర్నీ నిర్వాహకులు కార్తీక్ సంతోష్ హరి వేణు అందించారు.

సిఎస్పీ పాయింట్ ప్రారంభం

చిలమత్తూరు :మండల కేంద్రంలోని ఎస్‌బిఐ పక్కన నూతనంగా సిఎస్పీ ఎస్‌బిఐ ఖాతాదారుల సహాయ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనీల్ నిర్వహిస్తున్న ఈ కేంద్రాన్ని బ్యాంక్ మేనేజర్ శివయ్య ప్రారంభించారు. ఎస్బీఐ ఖాతాదారులకు అందుబాటులో మరిన్ని సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతుల కష్టాలు తీర్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

వర్షాలు లేక వేరుశెనగ పంట కోల్పోయి రైతులు పడుతున్న కష్టాలు చూడలేక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 192 చెరువులు నింపాలనేదే తమ లక్ష్యంగా చేసుకున్నామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే ఈ ఆలోచనను పథకాన్ని తామే సృష్టించామని వీటిని కార్యరూపం దాల్చుతామని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆ పార్టీ ఇతర నాయకులు చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన పాదయాత్రలో భాగంగా నాలుగోరోజు ఓడి చెరువు మండలం. మహమ్మదాబాద్ క్రాస్, సున్నంపల్లి ,రామయ్య పేట, చౌడంపల్లి రోడ్ ,దాదిరెడ్డిపల్లి రోడ్డు, గౌరాపురం మీదుగా సాగింది. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో ఓట్లు అడిగేందుకు టిడిపి నాయకులు మళ్లీ బయలుదేరారన్నారు. ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు పనిచేసిన పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు మేలు చేసింది శూన్యం అని విమర్శించారు. టిడిపి నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే ప్రజలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, ఎంపీపీ పర్వీన్ భాను, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, నాయకులు తుమ్మల షామీర్‌బాషా, లక్ష్మిరెడ్డి, జవులి బాబా, మల్లూరి కృష్ణారెడ్డి , సలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను ఆర్డీవో భాగ్యరేఖ సోమవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, తమ వివరాలను ఆన్లైన్ ద్వారా సరిచూసుకోవచ్చునని ఆమె తెలిపారు. జనవరి 2024, నాటికి 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు ఓటు హక్కును ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం విడుదల చేసిన తుది జాబితా ప్రకారం నియోజకవర్గ వ్యాప్తంగా 238 బూత్‌లకు గాను మొత్తం ఓటర్లు రెండు లక్షల పదివేలా డెబ్బై ఆరుమంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎఒ జిలాని, డిప్యూటీ తహశీల్దార్ నర్సింహులు, తహశీల్దార్లు మనోజ్ కుమార్ రెడ్డి, మంజుల, డీటీలు మోహన్ బాబు, హరికృష్ణ, రెహమాన్, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్కటైన టిడిపి ఆశావహులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి కేంద్రంలోని శిల్పారామంలో సోమవారం టిడిపి ఆశావహుల ఐక్యవేదిక నిర్వహించారు. ఈ ఐక్యవేదిక లో పాల్గొన్న ఆశావహులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఎవరికి టిక్కెట్ కేటాయించిన కష్టపడి పనిచేసి గెలిపించుకుందామని తీర్మానించుకున్నారు. ఒడిసి అల్లబకష్ మాట్లాడుతూ తమ అందరిదీ ఒకే మాట అని అన్నారు. మల్లెల జయరామ్ మాట్లాడుతు టిడిపి టికెట్ ఎవరికి కేటాయించిన కష్టపడి పనిచేసి గెలిపిస్తామని తెలిపారు. పిసి గంగన్న మాట్లాడుతూ అందరు సమిష్టి గా పనిచేసి నియోజకవర్గంలో పార్టీని గెలుపు పథంలోకి తీసుకెళదామని చెప్పారు. ఈ

ఐక్యత చాటుతున్న నాయకులు

కార్యక్రమంలో దలవాయి వెంకట నారాయణ, సిమెంట్ పొలన్న, ఒడిసి ఇస్మాయిల్, వడ్డెర సంఘం నాయకులు జరిపిటి క్రిష్ణమూర్తి, లక్ష్మీపతి నాయుడు, అగ్రహారం లక్ష్మి నారాయణ, వారాదప్ప, శంకర, రఘురామ రెడ్డి, రవూఫ్, లొచర్ల పెద్దన్న, తలమర్ల సూరి,పల్లపు జయచంద్ర మోహన్, ఈశ్వర, భాస్కర, అంజి, మాబు, రమణప్ప, జిలాన్, ఉత్తన్న, వల్లేపు వెంకటరమణ, కదిరి గంగరాజు, రామసాగరం డీలర్ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

24 నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 24వతేదీ నుంచి 26 వరకు అండర్-14 జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహించనున్నట్లు బాస్కెట్‌బాల్ అసోషియేషన్ ఆర్గనైజ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బాస్కెట్‌బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయట్రస్టు సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కావున ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9030944717, 9391710032 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ పట్టణ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదస్తుల్లా, కోచ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలి

సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్

ఉరవకొండ : అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 24న చేపడుతున్న రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 41 రోజులపాటు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి భయాందోళనకు గురి చేసే విధంగా అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం విడ్డూరంగా ఉందన్నారు. కావున అన్ని రకాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చివ విజయవంతం చేయాలని కోరారు.

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

పామిడిలో ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థినులు

పామిడి : స్థానిక టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న కె.గాయత్రి, ఎం.డి.జ్యోతిర్మయి నేషనల్ మీన్స్ స్కాలర్షిప్‌నకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.రామ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2008లో నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్షిప్ స్కీంను ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.వెయ్యి చొప్పున నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్షిప్ అందజేస్తారన్నారు. అలాంటి స్కాలర్‌షిప్‌నకు విద్యార్థినులు ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న హర్షలేఖ అనే విద్యార్థిని జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరెడ్డి తెలిపారు. గత డిసెంబరులో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాల పరీక్షల్లో అర్హత సాధించినట్లు చెప్పారు. నాలుగేళ్లపాటు ఈ ఉ వేతనాలు ఈవిద్యార్థికి వర్తిస్తుందని ఏడాదికి రూ.12వేలు చొప్పున ప్రభుత్వం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరెడ్డితో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం విద్యార్థి హర్షలేఖను అభినందించారు.

ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఏర్పాటు

గార్లదిన్నె : మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సిఐటియు అనుబంధంతో సోమవారం శ్రీసాయి ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులుగా రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా కంబగిరిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, ఎస్ఐ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

అరటి రైతుకు పరామర్శ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని కుమ్మనమలలో టిడిపి నాయకుడు ఓబన్నకు చెందిన అరటి పంటను నాశనం చేయడం పిరికిపంద చర్య అని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు అన్నారు. ఈమేరకు సోమవారం గ్రామానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. అనంతరం తోటకు వెళ్లి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్నబిడ్డల్లా పెంచుకున్న తోటను నాశనం చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుదర్శన్‌నాయుడు, బాల రంగయ్య, జంగంపల్లి కుళ్లాయప్ప, గాండ్లపాడు శ్రీనివాస్‌రెడ్డి, కోమటికుంట్ల భాస్కర్, అశోక్, కడవకల్లు నాగేశ్వర్‌రెడ్డి, పెద్దయ్య, సూరేపల్లి రామనాయుడు, భక్తవత్సలనాయుడు, ఆంజనేయులు, కొడవండ్లపల్లి సురేంద్ర, కోడుమూర్తి తిరుపతినాయుడు, కూచివారిపల్లి వేణుగోపాల్‌నాయుడు, ప్రసాద్‌నాయుడు, పురుషోత్తంనాయుడు, సందీప్‌నాయుడు, రంగరాజుకుంట ఆదినారాయణరెడ్డి, లక్ష్మయ్య, జంగంపల్లి శివనాయుడు, బోడపాటి ఆదినరసింహులు, రాగే పరుశురాం, భాస్కర్‌నాయుడు, సుధాకర్‌నాయుడు, నరసాపురం భాస్కర్, మడుగుపల్లి మారుతీనాయుడు, జనగాంరెడ్డిపేట గుత్తా శివనాయుడు, మాజీ ఎంపిటిసి వేణు, బాలనాగి నరేష్, బింగి విజయ్, రంగాపురం నరేంద్రనాయుడు, దిలీప్‌కుమార్, అంజనప్ప, కుమ్మనమల పెద్దిరాజు, చంద్ర, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అరటి గెలలను పరిశీలిస్తున్న ఎంఎస్.రాజు

కళ్యాణదుర్గం రూరల్ సిఐగా చంద్రశేఖర్

కళ్యాణదుర్గం : రూరల్ సిఐగా చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకూ కళ్యాణదుర్గం సర్కిల్ పరిధిలో ఐదు మండలాలు ఉండేవి. ప్రస్తుతం కళ్యాణదుర్గం రూరల్ పోలీస్‌స్టేషన్లో సర్కిల్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో తిరుపతి విఆర్‌లో ఉన్న చంద్రశేఖర్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీ జరిగినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడతామని హెచ్చరించారు.

సిఐను కలిసిన నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

నార్పల : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శింగనమల సిఐ వి.శ్రీధర్‌ను నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం సర్కిల్ పరిధిలోని పలు అంశాలపై సిఐ చర్చించారు.

సిఐ వి.శ్రీధర్‌కు బొకే అందజేస్తున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

గుత్తి సిడిపిఒపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుత్తి

అంగన్వాడీలు అస్వస్థతకు గురికావడానికి కారణమైన సిడిపిఒ ఢిల్లేశ్వరిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గుత్తి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న అంగన్వాడీ కార్యకర్తలను సిపిఎం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను గుత్తి సిడిపిఒ భయభ్రాంతులకు గురి చేయడం వల్లే అంగన్వాడీలు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. విధుల్లోకి చేరడానికి వచ్చిన అంగన్వాడీలతో 'మీరు భవిష్యత్తులో సమ్మెలోకి వెళ్లమని, ధర్నాలు చేయబోమని' రాసిస్తేనే జాయినింగ్ లెటర్ తీసుకుంటామని భయపెట్టారన్నారు. దీంతో ఒత్తిడితో నలుగురు అంగన్వాడీలు తీవ్ర అస్వస్థకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలను వేధిస్తోన్న సిడిపిఒని తక్షణమే బదిలీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కసాపురం రమేష్, నాయకుడు సాకే నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన అంగన్వాడీని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

మహిళలతో మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

టిడిపితోనే ప్రజల సంక్షేమం

బస్సుయాత్రలో తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ప్రజలందరికీ సంక్షేమం అందాలంటే టిడిపితోనే సాధ్యమని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. యువచైతన్య రథం బస్సుయాత్రలో భాగంగా సోమవారం మండలంలోని బుర్నాకుంట, బందార్లపల్లి, ముప్పాలగుత్తి, మల్లేనిపల్లి, భీమునిపల్లి గ్రామాల్లో బస్సుయాత్ర సాగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు నీరాజనం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం రావాలంటే మళ్లీ టిడిపికే పట్టం కట్టాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మండలంలోని అన్ని పంచాయతీల రూపురేఖలను మార్చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, ఉపాధ్యక్షుడు ఆవులాంపల్లి కేశవరెడ్డి, బాలిరెడ్డి, దివాకరరెడ్డి, గంగరాజు, కొండూరు హరినాథరెడ్డి, వెంకట్రామిరెడ్డి, చిరంజీవులు, రవిశేఖర్‌రెడ్డి, నగేష్, నాగరాజు, ముత్యాలు, సంజీవులు, రాజు, గంగాధర్, రంగస్వామి, రమేష్, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పామిడి

మండలం లోని రామగిరితోపాటు పామిడిలోని 7, 8వ వార్డుల్లో టిడిపి నాయకులు 'బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రామగిరిలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.జితేంద్రగౌడ్ హాజరై టిడిపి, జనసేన నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. ప్రజలకు మంచి భవిష్యత్తు కావాలంటే అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పి టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు ధర్మతేజ్‌గౌడ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్, నారాయణస్వామి, ఆనంద్‌బాబు, సుదర్శన్‌బాబు, రవినాథ్‌గౌడ్, సుంకిరెడ్డి, రమేష్, బొజ్జి రెడ్డి, గంగాధర్, వెంకటేష్, వైయు.రామాంజనేయులు, బొమ్మ మోహన్, మాధవ, మోదిన్, యుగంధర్, 3వ వార్డు సూరి, శివారెడ్డి, మస్తాన్, శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళకు నమస్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

మున్సిపల్ ట్రాక్టర్లు ప్రారంభం

ప్రజాశక్తి-గుంతకల్లు

మున్సిపాలిటీలో పారిశుధ్యం, తాగునీరు అత్యవసర పనుల కోసం 15వ ఆర్థిక సంఘం రూ.40 లక్షలతో కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్లను ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవానీ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య పనుల్లో భాగంగా చెత్త సేకరణతోపాటు తాగునీటి సరఫరా కోసం నాలుగు ట్రాక్టర్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వి.మల్లికార్జున, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గురప్పయాదవ్, డిఇ రామ్మూర్తి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాసిర్‌హుస్సేన్, ఇన్‌ఛార్జి అసిస్టెంట్ సిటీప్లానర్ అబ్దుల్ సత్తార్, మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి మోహన్, వీధి దీపాల సూపరింటెండెంట్ డి.అబ్దుల్‌బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్, తదితరులు

నేడు అంకాలమ్మ, కుంటెమ్మ అమ్మవారి జాతర

పామిడి : మండల కేంద్రంలోని కొండూరు రోడ్డులో వెలసిన అంకాలమ్మ, కుంటెమ్మ అమ్మవార్ల జాతర మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పూజారి నాగన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం, బుధవారం అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకోవాలని కోరారు. అదేవిధంగా రాతిదూలం పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు

అంగన్వాడీల పోరాటానికి మున్సిపల్ కార్మికుల సంఘీభావం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అంగన్వాడీలకు మద్దతుగా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని 2వ రోడ్డులో ఉన్న మాస్టర్ ఆఫీస్ వద్ద పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆయాలు 43 రోజులుగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపడితే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యంగా ఎస్మా ప్రయోగించి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం బాధాకరమన్నారు. అంతేగాకుండా రాత్రికి రాత్రి శిబిరాలను పోలీసులతో ఎత్తి వేయించడం అణచివేతకు నిదర్శమన్నారు. వెంటనే అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు బండారి ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మున్సిపల్ యూనియన్ నగర కోశాధికారి లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వరలక్ష్మి, శ్రీనివాసమూర్తి, నాగేంద్ర, లక్ష్మయ్య, నల్లప్ప, అకులప్ప, కోవిడ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయండి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, అబ్జర్వర్ ఎంఆర్‌సి.రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

సిఎం జగన్ ఉరవకొండ పర్యటనను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసిపి అబ్జర్వర్ ఎంఆర్‌సి.రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భారత్ పెట్రోల్ బంకు సమీపంలో సీఎం సభతోపాటు హెలిప్యాడ్‌ను ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో మహిళలకు ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు సిఎం హోదాలో జగన్ ఉరవకొండకు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ఆసరా కింద 4వ విడత రూ.3.350 కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నట్లు తెలిపారు. కావున భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రణయ్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపిపి నరసింహులు, వైస్ఎంపిపి శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, వెంకటేష్, మాజీ ఎంపిపి చంద్రమ్మ, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, పెన్నఅహోబిలం ఆలయ మాజీ ఛైర్మన్ అశోక్, వైసిపి రూరల్ అధ్యక్షుడు సుంకన్న, పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఉప సర్పంచి వన్నప్ప, పిఎసిఎస్ ఛైర్మన్ షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

అభివృద్ధి పథంలో ఉరవకొండ

సర్పంచి మీనుగ లలిత

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని సర్పంచి మీనుగ లలిత తెలిపారు. సోమవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలు ముంగిటకు చేరుస్తున్నామన్నారు. ముఖ్యంగా పంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు సిఎం జగన్, నియెజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి ప్రణయ్‌రెడ్డి ప్రత్యేక సహకారంతో ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ప్రతి సచివాలయ పరిధిలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటికితోడు ఉరవకొండ పంచాయతీలో ఎప్పటికప్పుడు మౌలిక వస్తువులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఇకపోతే సిఎం జగన్ వైఎస్ఆర్ ఆసరా 4వ విడత పంపిణీలో భాగంగా తమ గ్రామ పంచాయతీకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉరవకొండ పంచాయతీ అభివృద్ధికి సిఎం జగన్ మరింత సహాయ, సహకారాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కావున ప్రజలందరూ భారీ ఎత్తున తరలివచ్చి సిఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమ్మె హామీలపై జీవోలు విడుదల చేయాలి

లేనిపక్షంలో 27న ధర్నా - అదనపు కమిషనర్‌కు కార్మిక సంఘం నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

సమ్మె సమయంలో మున్సిపల్ పారిశుధ్యం, ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవోలను వెంటనే ఇవ్వాలని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో అదనపు కమిషనర్ రమణారెడ్డికి మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 26 నుంచి జనవరి 10వ తేదీ వరకూ సమ్మె చేస్తే కార్మిక సంఘాల నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కావున ఆయా సమస్యల పరిష్కారానికి వెంటనే జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25వ తేదీలోపు జీవోలు ఇవ్వకుంటే 27న మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, సంజీవరాయుడు, పారిశుధ్య నగర కార్యదర్శి తిరుమలేశ, నల్లప్ప, కోశాధికారి పోతులయ్య, జిల్లా కమిటీ నాయకులు ఆదినారాయణ, కోవిడ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో అదనపు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

గుత్తిలో కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

గుత్తి : సమ్మె సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమ్మె కాలపు జీతాల జీవోను తక్షణమే జారీ చేయాలన్నారు. సంక్రాంతి కానుక సొమ్ము కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.75వేలు, మట్టి ఖర్చుల కోసం రూ.20వేలకు సంబంధించిన జీవోలను జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో తిరిగి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, కోశాధికారి బాలరంగయ్య, ఇంజనీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఎస్.రాజా, ఉపాధ్యక్షుడు ఎస్ఎ.మురళి, కార్యదర్శి రవిశంకర్, కోశాధికారి నక్కా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో బడుగులకు పెద్దపీట

సామాజిక సమీకరణలో భాగమే సమన్వయకర్త ఎంపిక

ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

వైసిపిలో సిఎం జగన్ ఎస్సీ, ఎస్టీలతోపాటు బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. సోమవారం అనంతపురంలోని ఓ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమీకరణలో భాగంగా సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సహకారంతో ఎం.వీరాంజనేయులను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినట్లు తెలిపారు. జగనన్న పెట్టిన అభ్యర్థి కోసం తనతోపాటు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కష్టపడి పని చేస్తామన్నారు. పార్టీ శ్రేణులందరిపై జగనన్న పెట్టుకున్న నమ్మకాన్ని కలిసికట్టుగా నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు. ఇకపోతే జగనన్నను ఒంటరిగా ఎదుర్కోలేక టిడిపి, జనసేన, అనేక ఇతర పార్టీలు గుంపుగా వస్తున్నాయని, వాటన్నిటిని తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర నారాయణ మాట్లాడుతూ సామాజిక విప్లవం తీసుకురావడానికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. అలాంటి నేతను మరోసారి సిఎంను చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు మాట్లాడుతూ తనలాంటి సామాన్యుడిని ఇలాంటి వేదిక మీదకు ఎక్కే అవకాశం కల్పించిన దళిత బహుజన అణగారినవర్గాల దైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు రుణపడి ఉంటామన్నారు. అణగారినవర్గాలను అక్కున చేర్చుకుంటున్న సిఎం జగన్‌ను సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

అనంతలో 'బాహుబలి' ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న ఎగ్జిబిషన్ మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాహుబలి ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు షణ్ముఖం, గౌస్‌పీరా, మౌళా, రఘుప్రసాద్ మాట్లాడుతూ అనంతపురంలో మొట్ట మొదటిసారిగా సినీచరిత్రలో అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన బాహుబలి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో వినోద భరితమైన అనేక ఐటమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా వీక్షకులను కనువిందు చేసే విధంగా బాహుబలి సెట్టింగులు ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. సుమారుగా 50 రోజులపాటు వందమందికిపైగా కార్మికులు ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేసినట్లు చెప్పారు. ఎగ్జిబిషన్‌లో వందకుపైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలకు సంబంధించిన అనేక వస్తువులు వినోద భరిత ఐటమ్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్, ఎయిర్ బెలూన్ ఐటమ్స్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

అనంతపురంలో ప్రారంభించిన బాహుబలి ఎగ్జిబిషన్ చిత్రాలు

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ అరుణ్‌కుమార్, ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి -పుట్టపర్తి అర్బన్

జిల్లాలో రోడ్డు భద్రత ఉత్సవాలను విస్తృతంగా చేపట్టి ప్రజలలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల పోస్టర్లను, బ్రోచర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోటారు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే భయపడకుండా బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లాలని వారి జీవితాలను కాపాడాలని అన్నారు. రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. దీనికి సంబంధించి ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు నెల రోజులపాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలను సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఒకరుణ సాగర్ రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఇ గోపాల్ రెడ్డి, సంజీవయ్య, పంచాయతీ రాజ్ అధికారి వరప్రసాద్, శివశంకర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ :రోడ్డు భద్రత, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో ఈనెల నుంచి నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాల బ్రోచర్లు, పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 19వ వరకు నెల రోజులపాటు రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాల చేపట్టాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే పరిస్థితులను తెలియజేశారు. హిట్ అండ్ రన్ మోటార్ ప్రమాదాలు యొక్క బాధితుల కోసం నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్ 2022 కింద ఎవరైనా ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడితే 50 వేల రూపాయల నష్టపరిహారం, 2 లక్షల రూపాయల నష్టపరిహారం పొందే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే భయపడకుండా బాధితుల్ని ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వారి జీవితాలను కాపాడాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే నష్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఒ కరుణా సాగర్ రెడ్డి, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిఐ శ్రీ హర్ష, ఎంబిఐలు, వరప్రసాద్, శివశంకర్, ఉదయ్ కుమార్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

ధర్మవరం సెబ్ సిఐగా గురుప్రసాద్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం సెబ్ సిఐగా గురుప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మీదుర్గయ్య చిత్తూరు జిల్లా కార్వేటినగరానికి బదిలీ అయ్యారు. దీంతో పీలేరు నుంచి బదిలీపై వచ్చిన గురుప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడ అక్రమ మద్యం, నాటుసారా ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

వైసిపిలో పలువురు చేరిక

పార్టీలోకి చేరిన వారితో మంత్రి ఉషశ్రీచరణ్, తదితరులు

ప్రజాశక్తి- పరిగి

ఇటీవలే పెనుగొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్తగా బాధ్యతలు తీసుకున్న శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ ఆత్మీయ పలకరింపు పేరుతో చేస్తున్న పర్యటనకు విశేష స్పందన లభిస్తోంది. సోమవారం పరిగి మండలంలోని ఊటుకూరు పంచాయతీ నుండి ప్రారంభమైన కార్యక్రమం వనపల్లి పంచాయతీ జంగాలపల్లి లో ముగిసింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు స్వాగతం పలికారు. ఎర్రగుంట పంచాయతీలో సర్పంచ్ బాలకృష్ణ నరేష్ ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు వైసీపీలో చేరారు. వీరికి మంత్రి ఉష శ్రీ చరణ్ పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పైడేటి ప్రభాకర్, జెడ్పిటీసీ శ్రీరాములు, సర్పంచులు మంజునాథ్ రెడ్డి, దిలీప్ కుమార్, ఎంపిటీసీలు అరుంధతి, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు రాజ్యాధికారం టిడిపితోనే సాధ్యం'

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

బిసిలకు రాజ్యాధికారం టిడిపితోనే సాధ్యమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో టిడిపి ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, హిందూపురం అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య తదితరులు పాల్గొన్నారు. మాన్ని విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బీసీ నాయకులు టిడిపి కార్యకర్తలు, నాయకులు కస్తూరిబా కాలనీ జాతీయ రహదారి వద్ద నుండి షాదీ మహల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్గ మధ్యలో అంబేద్కర్ వాల్మీకి ఎన్టీఆర్ ల విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం షాదీమహల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీలోనే న్యాయం జరిగిందని అన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణం పసుపు మయంగా మారింది. ఈకార్యక్రమంలో ముదిగుబ్బ మండల నాయకులు రమేష్ బాబు, ప్రభాకర్ నాయుడు, తుమ్మల మనోహర్, తుమ్మల సూరి ,మహిళా అధ్యక్షురాలు రాధమ్మ, కృష్ణమూర్తి యాదవ్, నారాయణస్వామి, రియాజ్, గడ్డం మోహన తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : బీసీలకు రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కృష్టాపురం గ్రామం నుంచి మండల కేంద్రం వరకు టిడిపి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ వైసిపి పాలనలో అనేకమంది బీసీలు అనేక రకాలుగా అణిచివేతకు గురయ్యారని అన్నారు. బీసీ నేతలపై అనేక అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. ఎన్టీఆర్, చంద్రబాబు కృషితో బీసీలకు తీసుకొచ్చిన అనేక చట్టాలను, రిజర్వేషన్లను వైసిపి ప్రభుత్వం తగ్గించి బీసీలకు ద్రోహం చేసిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు కేటాయించిన లక్ష పద్నాలుగు వేల కోట్ల రూపాయలను దారి మళ్లించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని విమర్శించారు. పనికిమాలిన జీవోలు తీసుకొచ్చి 193 చెరువులు నింపుతానని ప్రజలను మభ్యపెట్టేందుకే వైసీపీ ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. పాదయాత్రను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు సామకోటి ఆదినారాయణ, రామాంజనేయులు, జనసేన సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, సాకే యశోద, లావణ్య గౌడ్, సయ్యద్ బాషా, జయరాం, గంగాధర్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

నీటి విభాగం సిబ్బందితో సమీక్షిస్తున్న కమిషనర్

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా నీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో పలు డివిజన్లలో పర్యటించి పారిశుధ్యం మెరుగుపై పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నీటి విభాగం సిబ్బందితో నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. పట్టణంలో నీటి సరఫరా విషయంలో డిఇలు, ఎఇలు పర్యేక్షణ చేయాలని ఆదేశించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-హిందూపురం

సేవ మందిర్ అంధుల పాఠశాలలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో కుటుంబంలో పెద్ద అక్షరాస్యుడా, నిరక్షరాస్యుడా, పిల్లలు బడికి వెళ్తున్నారా, లేదా వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకోవడానికి సర్వే నిర్వహించారు. ఈ సర్వే సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మంజునాథ్, పరిపాలన అధికారి గంగిరెడ్డిల సమక్షంలో వాలంటీర్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు ప్రకాష్, నాగేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

'బాబు'తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

పుట్టపర్తి క్రైమ్ : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నకేశవ రెడ్డి, శివయ్య, వెంకటేష్, నాగరాజు, నాగప్ప, చెరువు కుల్లాయప్ప, రాగప్ప, నియోజకవర్గ బీసీ నాయకుడు చెన్నప్ప, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై దాడి అమానుషం

ప్రజాశక్తి-హిందూపురం

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రామారాజ్యం పేరుతో రావణ రాజ్యానికి నాంది పలుకుతున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజి మనోహర్ ఆరోపించారు. భారత్ జూడో న్యాయ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ అస్సాం రాష్ట్రంలో పర్యటిస్తున్నప్పుడు జరిగిన దాడిని స్థానిక నాయకులు ఖండించారు. సోమవారం రాత్రి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ గాంధి చిత్ర పటం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమానుల్లా, ఫయాజ్, బాబు, రామాంజినేయులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

అంగన్వాడీల అరెస్టు సిగ్గుచేటు : సిపిఎం

ప్రజాశక్తి-పుట్లూరు

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో విజయవాడకు వెళ్లిన అంగన్వాడీలను అరెస్టు చేయడం సిగ్గుచేటని సిపిఎం నాయకులు అన్నారు. అంగన్వాడీల అరెస్టును నిరసిస్తూ ఎపి రైతుసంఘం, వ్య.కా.సం ఆధ్వర్యంలో మండలంలోని కడవకల్లులో ఉన్న వైఎస్ఆర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. అరెస్టు చేసి తాత్కాలికంగా ఉపశమనం పొందినా భవిష్యత్తులో ఇబ్బంది తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకట్‌చౌదరి, రైతుసంఘం నాయకులు బి.భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు టి.పెద్దయ్య, నాగభూషణం, లక్ష్మీనారాయణ, ఓబులేసు, ఓబుళయ్య, తదితరులు పాల్గొన్నారు.

నమ్మినందుకు నయవంచన చేసిన సిఎం

ప్రజాశక్తి-అనంతపురం

ఎన్నికలకు ముందు 'నా అక్కచెల్లెళ్లు' అంటూ తెలంగాణలో కంటే రూ.వెయ్యి అధికంగా జీతం ఇస్తానని నమ్మబలికిన సిఎం జగన్ అంగన్వాడీలను నయవంచనకు గురిచేశారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అనంతపురం 9వ నెంబర్ అంగన్వాడీ సహాయకురాలు సరిత ఆత్మహత్యాయత్నానికి ప్రభుత్వ నిరంకుశ వైఖరే కారణమన్నారు. సిఎం స్థాయిలో ఉన్న వ్యక్తి చిన్నపాటి జీతాలతో పనిచేస్తున్న వారి పట్ల నిరంకుశంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. హక్కుల సాధన కోసం పోరాడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించడం దుర్మార్గ చర్య అన్నారు. మరోవైపు అంగన్వాడీలపై పాలకపక్షానికి చెందిన సోషల్ మీడియా పైశాచికంగా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. అంగన్వాడీలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల : మండలంలోని నిదనవాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సోమవారం రూ.50వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి, ఎస్వి.నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జి.అమర్నాథ్‌రెడ్డి, చెన్నకేశవులు, రవీంద్రారెడ్డి, నారాయణరెడ్డి, టిడిపి నాయకులు దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, బెస్త నారాయణస్వామి, కాయల సురేష్‌యాదవ్, ప్రసాద్‌నాయక్, వడ్డే పవన్, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

ఆత్మకూరు : మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపిపి హేమలత, సుబ్రమణ్యేశ్వర ఆలయ ఛైర్మన్ దుబ్బ చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ లక్ష్మీ నరసింహులు, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ జడ్పిటిసి మధుసూదన్, నాయకులు సోమన్న, బాలు, పోతన్న, వాల్మీకులు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న నాయకులు

గుత్తి సెబ్ సిఐగా శివసాగర్

గుత్తి : స్పెషల్ ఎన్‌ఫోర్మ్‌మెంట్ బ్యూరో గుత్తి నూతన సీఐగా శివసాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వరలక్ష్మి బదిలీపై వెళ్లగా చిత్తూరు జిల్లా వాయల్పాడులో విధులు నిర్వహిస్తున్న శివసాగర్ ను గుత్తికి బదిలీ చేశారు. దీంతో బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ నాటుసారా, గంజాయి, అక్రమ మద్యం విక్రేతలుపై చర్యలు చేపడతామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచుతామన్నారు.

మురుగు కాలువలు నిర్మించండి

ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, ప్రజలు-నార్పల పాత బస్టాండ్‌లో పరిస్థితి

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో వ్యాపారులు, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అయితే మురుగు కాలువల మరమ్మతులు చేయకపోవడంతో అటు వ్యాపారులు, ఇటు దుకాణాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల చెత్తాచెదారం నిండిపోయింది. దీంతో మురుగునీరు వెళ్లకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. తద్వారా ప్రయాణికులు, దుకాణదారులు, ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మండల కేంద్రానికి వచ్చే ప్రతి నాయకుడు, ప్రతి అధికారి ఇదే దారి వెంట వెళ్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మురుగు నీటి కాలువలో చెత్తాచెదారాన్ని తీస్తున్న పంచాయతీ కార్మికులు

డ్రెయినేజీ కాలువ నిర్మాణం కోసం తీసిన గుంతలు

త్వరలోనే కాలువ పనులను ప్రారంభిస్తాం

కార్యదర్శి అశ్వర్థనాయుడు

మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో త్వరలోనే డ్రెయినేజీ కాలువ పనులను ప్రారంభిస్తాం. ఇప్పటికే ప్రజలు, వ్యాపారులు, వాహనదారుల ఇబ్బదులను గుర్తించాం. అలాగే డ్రెయినేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంతోపాటు మురుగునీటిని పంచాయతీ కార్మికులతో తొలగిస్తాం. త్వరలోనే పనులను ప్రారంభిస్తాం.

చేనేతల సమస్యల పరిష్కారానికి పోరాటం

ప్రజాశక్తి-అనంతపురం

చేనేత పరిశ్రమ రక్షణతోపాటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి పామిశెట్టి గోవిందు, ఉపాధ్యక్షులు నీరు లక్ష్మయ్య అన్నారు. ఈమేరకు రెండు రోజులపాటు మంగళగిరిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సమావేశంలో పలు సమస్యలపై పోరాటాలకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేత కార్మికులు తీసుకున్న ముద్ర రుణాలను మాఫీ చేయాలని, 11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చేనేత కార్మికులు నేసిన పట్టుచీరలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కార్మికుని కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు నిధులు కేటాయించాలని, మహాత్మ బూమ్కార యోజన పథకాన్ని 70ఏళ్ల వరకూ పెంచి బీమాను రూ.5లక్షలకు పెంచాలని, విశ్వకర్మ యోజన పథకాన్ని చేనేతలకు వర్తింపజేయాలని, ఎలాంటి నిబంధనలు లేకుండా 50ఏళ్లు పైబడిన వృద్ధులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వాలని, మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని, జౌళి శాఖ నుండి చేనేతను విడదీసి చేనేతను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు.

చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి గోవిందు, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య

గ్యాస్ సిలిండర్ల అక్రమ వాడకంపై తనిఖీలు

అనంతపురం : అనంతపురం, ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ఎం.మునిరామయ్య ఆదేశాల మేరకు నగరంలో అక్రమ సిలిండర్ల వాడకంపై అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న హైదరాబాద్ బిర్యాని హౌస్‌లో తనిఖీ చేసి మూడు డొమెస్టిక్ సిలిండర్లను జప్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి.శేషగిరి, రవీంద్రనాథ్, జి.రఘుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్లను సీజ్ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ఉరవకొండ : వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సోమవారం బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ముగ్గురికి సిఎం సహాయ నిధి నుంచి రూ.6,65,000 మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రమణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణయాదవ్, దుద్దేకుంట సూరి, తిరుపాల్‌యాదవ్, తిప్పారెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ సోమర జయచంద్రనాయుడు, కొనకొండ్ల రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

కలెక్టర్ అరుణ్ బాబు

అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అరుణ్ బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన జగనన్న కు చెబుదాం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో భాగరేఖ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వాటిని పారదర్శకంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు వేగవంతంగా ఏర్పాట్లు

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ పి. అరుణ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలు సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతుల స్వీకరించారు అనంతరం ఈనెల 26వ తేదీన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్ల పురోగతిపై డిఆర్వో కొండయ్య తో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శకటాల ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. వేదికను అందంగా అలంకరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, డీఆర్డీఏ పీడీ నరసయ్య, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి పాల్గొన్నారు.

నాయకులను స్టేషన్‌కు తీసుకెళుతున్న పోలీసులు

అంగన్వాడీల అరెస్టు అమానుషం

ప్రజాశక్తి - కదిరి అర్బన్

అంగన్వాడీలు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించి వారిని అరెస్టు చేసి స్టేషన్ కి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ 42 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించక పోగా ఎక్కడికక్కడ అంగన్వాడీలను నిర్బంధించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మాబున్నీసా, సువర్ణ, చంద్రకళ, లక్ష్మీదేవి, సుజాత, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి సుబ్బిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, జిఎల్ నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని సోమవారం అంగన్వాడీలు 42వ రోజు సమ్మె కొనసాగించారు. ఈసందర్భంగా అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సుజాత, భారతి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల నోటిఫికేషన్ జారీచేస్తున్నామని బెదిరింపులు దిగుతోందన్నారు. ఇలాంటి బెదిరింపులకు లొంగమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్

. వైసీపీకి చెందిన పలువురు నాయకులు టిడిపిలో చేరారు. సోమవారం నిజాంవలి కాలనీ కి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పట్టణంలోని కందికుంట నివాసంలో ఆయన సమక్షంలో టిడిపిలోకి చేరారు. ముస్లిం మైనార్టీ యువత, హజ్రత్ సయ్యద్ నానా దర్గా పకీర్లు టీడీపీ లో చేరారు. అలాగే తలుపుల మండలానికి శంకర్, రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ లో చేరారు. నిజాంవలి కాలనీలో జెండా మాను వీధికి చెందిన మైనర్టీ యువకులు సుమారు 50 మంది మెటీరియల్ కాంట్రాక్టర్ ఖాజా వలి ఆధ్వర్యంలో కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టిడిపిలోకి చేరారు.

పార్టీలోకి చేరిన వారితో కందికుంట

సమ్మెలో పాల్గొన్న రైతులు, నాయకులు

పట్టు రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..?

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్ర ప్రభుత్వానికి పట్టురైతులు, రీలర్ల సమస్యలు పట్టవా అని ఎపి రైతుసంఘం జిల్లా ఆధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఐ రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి జేవీ. రమణ ప్రశ్నించారు. ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 6వ రోజు స్థానిక సిరికల్చర్ కార్యాలయం వద్ద పట్టు రైతులు, రీలర్లు సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సీపీఐ రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి జేవీరమణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మికసంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం సిరికల్చర్ కార్యాలయ పరిధిలో 500 మంది రైతులకు రూ.10 కోట్ల దాకా ఇన్సెంటివ్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. జగన్ తనపాదయాత్ర సమయంలో పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదేళ్లవుతున్న ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. కనీసం చర్చలు జరపకుండా నిరంకుశంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పట్టురైతులు, రీలర్ల సమస్యలు పట్టిం చుకోకుంటే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు ఆదినారాయణ, పట్టు రైతుల సంఘం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి రీలర్లసంఘం నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉరుసు

కదిరి టౌన్ :పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న హజరత్ సయ్యద్ హైదర్ షా వలి (నానా) ఉరుసె షరీఫ్ మహెూత్సవం నేటి నుండి ప్రారంభం కానున్నట్లు అధ్యక్షులు కెఎం. భాషా తెలిపారు. 23న మహోత్సవం, 24న ఉరిసే షరీఫ్, 25 న జియారత్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.

కొట్నూరులో గడపగడపకూ మనప్రభుత్వం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని కొట్నూరులో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతమ్మ, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాచపల్లి


కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

మహేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు షాజియా, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు వాల్మీకి లోకేష్, మైనారిటీ కన్వీనర్లు షాజహాన్, అయుబ్ బేగ్ పాల్గొన్నారు.

నూతన వంగడాలపై దృష్టి సారించండి

పరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్తలు,అధికారులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

నూతన వంగడాలపై దృష్టి సారించాలని గుంటూరు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్ ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డాక్టర్ సుబ్బరామిరెడ్డి సూచించారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న పరిశోధనలు, వేరుశనగ విత్తనాభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. డి.సంపత్ కుమార్, ఇతర శాస్త్రవేత్తలతో సమీక్షించారు. వేరుశనగలో నూతన రకాల పరిశోధనలు గురించి బ్రీడింగ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసన్న రాజేష్, డాక్టర్ నీలిమలతో సమీక్షించి నాణ్యమైన మంచి దిగుబడి శక్తి కలిగి బెట్ట పరిస్థితులను చీడపీడలను తట్టుకునే రకాలను రూపొందించే దిశగా పరిశోధనలు చేయాలని వారు సూచించారు. నాణ్యమైన విత్తనాన్ని రూపొందించి ఉత్పత్తి చేసి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు అందజేస్తూ దేశంలోనే ఉత్తమ వేరుశనగ విత్తన ఉత్పత్తి కేంద్రంగా అవార్డు అందుకున్నందుకు శాస్త్రవేత్తలను అభినందించారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ ప్రశాంతి ఇక్కడ జరుగుతున్న పరిశోధనల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము సహసంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా : మంత్రి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టు రైతులకు అండగా ఉంటామని...అన్ని సమస్యలను జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ్, హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక పట్టు రైతులకు భరోసా ఇచ్చారు. ఇన్సెంటివ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తు పట్టు రైతులు, రీలర్లు చేపట్టిన ఆందోళన సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరింది. సోమవారం పరిగి మండలంలో పర్యటిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్‌ను పట్టు రైతు సంఘం నాయకులు కలిసి సమస్యలను వివరించారు. అనంతపురం జిల్లా ఉరవకొండకు వస్తున్న ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను వివరించడానికి అవకాశం కల్పించాలని కోరారు. దీంతో పాటు ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డితో మాట్లాడారు. ముఖ్యమంత్రిని కలవడానికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాము కుడా రైతు కుటుంబం నుంచి వచ్చామని, పట్టు రైతుల సమస్యలను ముఖ్యమంత్రికి వివరించి తప్పకుండా ఇన్సెంటీవ్ విడుదల అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పట్టు గూళ్ల మార్కెట్ ముందు సమ్మె చేస్తున్న సమ్మె శిబిరానికి హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక సందర్శించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వివరించి, ఆయనద్వారా ముఖ్యమంత్రి వివరించి ఇన్సెంటీవ్‌తో పాటు ప్రభుత్వం నుంచి అందే ఇతర సౌకర్యాలన్నీ అందే విధంగా చూస్తామని హామి ఇచ్చారు. ఆందోళనను విరమించాలని కోరారు. అయితే తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తాము ఆందోళన విరమించేది లేదని రైతులు తెలిపారు. అంతకు ముందు కాంగ్రెస్ నాయకులు పట్టు రైతుల ఆందోళనకు మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యాం కిరణ్, షాహిద్, ఖలీల్, ఆర్టీసీ కాలనీ ఫైరోజ్, అంజి, శ్రీనివాసులు, పట్టు రైతు సంఘం నాయకులు ధనాపురం వెంట్రామిరెడ్డి, చైతన్య గంగిరెడ్డి, జయరామిరెడ్డి, రీలర్ల అసోసియేషన్ నాయకులు, పట్టు రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

చంద్రబాబు ప్రభంజనంతో వైసిపిలో వణుకు

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి అధినేత చంద్రబాబు సభలకు వస్తున్న జన ప్రభంజనంతో వైసిపిలో వణుకు పుడుతోందని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ కలిసి సిఎం జగన్‌ను ఇంటికి పంపాలని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చాక విపరీతంగా ధరలు పెంచుతూ పేదలపై భారాలు మోపిందన్నారు. అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తే వారిని తొలగిస్తామని బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు చేర్చి దొడ్డి దారిన గెలవాలనుకుంటున్న వైసిపి ఆటలు ప్రజాగ్రహం ముందు సాగవన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర్యానారాయణ, మాధవనాయుడు, వెంకటరమణ, ఎస్ఎన్ గోవిందరెడ్డి, ఆంజనేయులు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి శాసనకోట వెంకటేష్, సోమశేఖర్, నరసింహులు, త్రివేంద్రనాయుడు, సుబ్రహ్మణ్యం, ఊటుకూరు రామచంద్రచౌడప్ప, ఆదెప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

28న 'ప్రొఫెషనల్స్ కనెక్ట్ విత్ లీడర్'

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీ పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న 'ప్రొఫెషనల్స్ కనెక్ట్ విత్ లీడర్' సమావేశాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి నియోజక వర్గంలోని గ్రాడ్యుయేట్లు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు, ఐటి ప్రొఫెషనల్స్, ఇతర రంగాల నిపుణులు గుండుమల తిప్పేస్వామితో జరిగే ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శివరాజ్, నాగరాజు, రవిబాబు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గోరంట్ల : పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం ఎపిపియుఎస్ఎంఎ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో ఎంఇఒలు జాన్ రెడ్డప్ప, గోపాల్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రయివేట్ పాఠశాలల కరస్పాండెంట్లు గౌస్‌బాషా, లక్ష్మీపతి, మధుసూదన్, శ్రీధర్‌రెడ్డి, రవి, ఓబుల్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు జాన్‌రెడ్డప్ప, గోపాల్

నాసిన్, బెల్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

వ్యకాసం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయల శివనాగరాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్
ఎపిఐఐసి కార్యాలయం వద్ద వంటావార్పు, ధర్నా

ప్రజాశక్తి -పెనుకొండ

నాసిన్, బెల్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయల శివనాగరాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వ్యకాసం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న అధ్యక్షతన ఎపిఐఐసి కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన వంకాయల శివ నాగరాణి మాట్లాడుతూ సోమందేపల్లి మండలంలోని చిన్నబాబయ్య పల్లి, గోరంట్ల మండలంలోని పాలసముద్రం గ్రామాల నిరుపేద, దళిత చిన్న, సన్న కారు రైతులు ఆయా సంస్థల కోసం భూములు ఇచ్చారన్నారు. వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రయోజనాలు కల్పించకపోవడం దుర్మార్గం అన్నారు. వారు కోర్టును ఆశ్రయించి హక్కులు సాధించుకున్నా పునరావాసం చెల్లింపులకు అధికారులు చొరవ చూపకపోవడంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క ప్రజల హక్కులు, చట్టాలను గౌరవించకుండా నియంత పాలన చేస్తోందని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పునరావాసం చెల్లించి, ఉపాధి, భద్రత కల్పించకపోతే భవిష్యత్తులో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇంతియాజ్ మాట్లాడుతూ రెవెన్యూ, ఎపిఐఐసి అధికారులు పొంతన లేని సమాధానాలు ఇస్తూ నాసిన్, బెల్ భూ నిర్వాసితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆయా సంస్థల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. పెద్దన్న మాట్లాడుతూ భూములు ఇచ్చిన పేదలకు పూర్తిస్థాయి పునరావాసం ఇచ్చేంతవరకూ పోరాడుతామని, అందుకోసం ఈ నెల 29వ తేదీ కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, సిపిఎం నాయకులు తిప్పన్న, భూ నిర్వాసితులు వెంకటలక్ష్మమ్మ, అచ్చమ్మ, వెంకట్రాముడు, రమీజా, కదిరప్ప, గంగమ్మ, ఆంజనేయులు, వెంకటరామిరెడ్డి, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎపిఐఐసి కార్యాలయం ముందు బైఠాయించిన వ్యకాసం, సిపిఎం నాయకులు

అధికారులతో మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయల శివనాగరాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

అంబేద్కర్ ఆశయ సాధనకు సిఎం జగన్ కృషి

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, హిందూపురం పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త శాంతతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం 'అందరివాడు' ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. సిఎం జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడలో అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం కోసం పని చేస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా పేదరికమే అర్హతగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నా రన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఫలాలు ఈ రోజు ఏ గ్రామంలోకి వెళ్లినా కనిపిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా కులగణన జరగలేదని, అయితే ఏపిలో సిఎం జగన్ కుల గణనుకు పూనుకున్నారన్నారు. సిఎం జగన్ పూలే ఆశయాలను నెరవేర్చారన్నారు. అట్టడుగు వర్గాల వారు ఐక్యతగా వైసిపిని బలపరచాలని కోరారు. జగన్ స్ఫూర్తితో నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తున్నాం, ఇప్పటికే 15వేల ఇళ్లను తీసుకొచ్చాం. మరో 10 వేల ఇళ్లు మంజూరు కానున్నాయన్నారు. వేల ఇంటి పట్టాలు ఇచ్చాం. కక్షలు, కార్పణ్యాలకు తావులేకుండా చేశాం. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి చెన్నేకొత్తపల్లి మండలంలో ప్రతి గ్రామానికి తాగు నీరు ఇచ్చేందుకు త్వరలోనే పైపులైను పనులు ప్రారంభిస్తామన్నారు. టిడిపి నాయకులు కులాలు, వర్గాలుగా విభజించి వాడుకోవాలని చూస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో వైసిపి మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపి అభ్యర్థి శాంత

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు

ఆర్టీసీ బస్సు కోసం
విద్యార్థుల రాస్తారోకో

ప్రజాశక్తి-మడకశిర

కళాశాలల వేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ పట్టణంలోని రాజీవ్‌గాంధీ సర్కిల్‌లో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఉమేష్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విద్యార్థులు రాస్తారోకో చేట్టారు. ఉమేష్ మాట్లాడుతూ అగలి, రొళ్ల, గుడిబండ మండలాల విద్యార్థులు కళాశాలలు వదిలిన తర్వాత ఇంటికి వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ఆర్టీసీ డిపో అధికారులకు పలుమార్లు విన్నవించినా ఆర్టీసీ డిపో మేనేజర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులను నడపాలని కోరారు. లేనిపక్షంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు శశికుమార్, నవీన్, కోట్ల రవి, హరివేంద్ర, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

ఓటరు తుదిజాబితాపై అఖిలపక్ష సమావేశం

ప్రజాశక్తి-మడకశిర

ఓటరు తుదిజాబితా ప్రచురణ-2024 కార్యక్రమంలో భాగంగా పట్టణంలో సోమవారం నియోజకవర్గం ఎన్నికల సంఘం నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బక్తర్, తిమ్మరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, డాక్టర్ కృష్ణమూర్తి, బద్రి, సోము, బిజెపి నాయకులు చంద్రశేఖర్, గీత అంజనమూర్తి, ఎంపిపి కవిత, సత్యనారాయణ, మంజునాథ్, పాల్గొన్నారు.

అఖిలపక్షం సమావేశానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు

ఆటోను ఢీకొన్న ఐచర్ .. మహిళ మృతి

పెనుకొండ : పట్టణంలోని వై జంక్షన్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానిక పోలీస్ స్టేషన్ జమేదారు దాదాపీర్ తెలిపిన వివరాలు.. శిరీష, హరీష్ దంపతులు ఆటోలో పావగడ నుంచి గోరంట్లకి వెళ్తుండగా వై జంక్షన్‌లో వెనుక నుంచి వచ్చిన ఐచర్ వాహనం ఢీ కొనడంతో శిరీష అక్కడికక్కడే మృతిచెందగా హరీష్‌కి గాయాలయ్యాయి. దీంతో హరీష్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిరీష తల్లి గౌరమ్మ ఫిర్యాదు మేరకు ఐచర్ డ్రైవర్ సయ్యద్ అస్లాంపై కేసు నమోదు చేసినట్లు జమేదార్ తెలిపారు. తల్లి మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు బోరున విలపించారు.

మృతిచెందిన శిరీష

ఐచర్ ఢీకొనడంతో నుజ్జయిన ఆటో

ఫలించిన 'మెట్టు' ప్రయత్నాలు

తాగునీటి పథకం కార్మికుల సమ్మె విరమణ

తన నివాసంలో తాగునీటి పథకం కార్మికులతో చర్చిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి చొరవతో నీలకంఠా పురం శ్రీరామిరెడ్డి రక్షిత తాగునీటి పథకం కార్మికులు సమ్మెను విరమించారు. సమ్మె వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి మెట్టు కార్మికులను సోమవారం తన నివాసానికి పిలిపించి సమస్యలు తెలుసు కున్నారు. కాంట్రాక్టర్‌తో చర్చించి సమ్మె విరమణకు అవసరమైన చర్యలు చేపట్టారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో పని చేస్తున్న కార్మికులు వేతనాలు కోసం జనవరి 1వ నుంచి సమ్మెలో ఉన్నారు. ప్రస్తుతం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్ రాయదుర్గం కార్మికులకు అందాల్సిన 5 నెలల వేతనాలకు గానూ 4 నెలల వేతనాలను కార్మికుల ఖాతాలో జమ చేశారు. అలాగే గత ఒప్పందంలో ఇవ్వాల్సిన రూ. 3,100కు గానూ కాంట్రాక్టర్, కార్మికులతో చర్చించి రూ. 2,500 చొప్పున చెల్లించేందుకు తీర్మానం చేసుకొని కార్మికుల ఖాతాలో సోమవారం జమ చేశారు. కాంట్రాక్టర్ కలం నాయుడు 5 నెలల పిఎఫ్, ప్రస్తుత కాంట్రాక్టర్ శివారెడ్డి 10 నెలల పిఎఫ్ వేయాలని కార్మికులు పట్టుబట్టారు. మెట్టు మాట్లాడుతూ పిఎఫ్ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సమ్మె విరమించాలని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తానని తెలిపారు. పైపులు పగులగొట్టారని తమపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కార్మికులు కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. మెట్టు గోవిందరెడ్డి ఇచ్చిన హామీలను కార్మికులు అంగీకరించి సమ్మెను విరమించారు.

గొప్ప ఆశయం టిడిపిది.. ఉత్తుత్తి ప్రేమ వైసిపిది.!

సెల్ఫీ ఛాలెంజ్‌లో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

డి. హీరేహాల్‌లో బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద కాలవ సెల్ఫీ

ప్రజాశక్తి-రాయదుర్గం

వెనుబడిన తరగతులకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యనందించాలనే ఆశయంతో ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలను ప్రారంభించామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా సోమవారం కాలవ డి. హీరేహాల్‌లో టిడిపి హయాంలో మంజూరు చేసిన బాలికల ఆశ్రమ పాఠశాల దుస్థితిపై 41వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. మారుమూల ప్రాంతాలైన గుమ్మఘట్ట, డి.హీరేమాల్ మండలాల్లో బాలికల మెరుగైన విద్యార్జన కోసం తాము ఆశ్రమ పాఠశాలను ప్రారంభించామన్నారు. వెనుకబడిన సంక్షేమ శాఖ మంత్రిగా శంకర నారాయణ ఉన్నప్పుడు డి.హీరేహాల్ బాలికల పాఠశాలను పెనుకొండకు తరలించాలని ఉత్తర్వులు కూడా తీసుకురావడాన్ని తాను గతంలో వ్యతిరేకించానన్నారు. జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీలకు లేఖలు రాసి ఉత్తర్వులను రద్దు చేయించానన్నారు. బిసి వర్గాల్లో నిరుపేద బాలికలకు నాణ్యమైన విద్యనందించేందుకు చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లో ప్రత్యేక శ్రద్ధ చూపింద న్నారు. అందువల్లే తాను నియోజకవర్గానికి రెండు బాలికల ఆశ్రమ పాఠశాలలు తీసుకురాగలిగా నన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఈ ఆశ్రమ పాఠశాలకు స్థలాన్ని సేకరించి, సొంత భవనాన్ని నిర్మించా లన్న ధ్యాస లేకపోవడం దురదృష్టకరమన్నారు. సుదూర ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించడం కోసం వస్తున్న బాలికలకు మంచి వసతులు కల్పించలేని దయనీయ స్థితిలో జగన్ సర్కారు ఉందన్నారు. ఫలితంగా అరకొర వసతుల మధ్య బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచాక మెరుగైన వసతులతో బాలికల ఆశ్రమ పాఠశాలను నిర్మిస్తానని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

సిఐ ఎం.శ్రీనివాసులు

సిఐ జె.ప్రసాద్‌బాబు

సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు బాధ్యతల స్వీకరణ

రాయదుర్గం : పట్టణంలో సోమవారం ఇద్దరు సిఐలు బాధ్యతలు స్వీకరించారు. రాయదుర్గం అప్‌గ్రేడెడ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన లక్ష్మన్న బదిలీ కాగా అనంతపురం ఎస్పీ ఆఫీస్ విఆర్‌లో ఉన్న ఎం.శ్రీనివాసులు ఇక్కడికి వచ్చారు. రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్ పెనుకొండకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పుట్టపర్తి ఎస్పీ ఆఫీసులో విఆర్‌లో ఉన్న జె.ప్రసాద్‌బాబు రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. నూతన సిఐలు మీడియాతో మాట్లాడుతూ రాయదుర్గం ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

అనంతపురం కలెక్టరేట్ : కూడేరు మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సోమవారం తనిఖీ చేశారు. అరవకూరు, కమ్మూరు, గొట్కూరులోని 240, 241, 242, 243, 245 పోలింగ్ స్టేషన్లను, కూడేరు గ్రామంలోని 250, 252, 252, 253, 254, ముద్దలాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 235, 236, జల్లిపల్లిలో 225,226, కొర్రకొడు, కోర్రకొడు డ్యామ్ ఉదిరిపికొండ గ్రామంలో 225, 231, 232, 233, 234, శివరాం పేట, మరుట్ల గ్రామంలోని 223,227,228,229 పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి సమస్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

రాయదుర్గం : స్పెషల్ సమ్మరీ రివిజన్- 2024 తుది ఓటర్ల జాబితాను సోమవారం నియోజకవర్గంలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచినట్లు రాయదుర్గం ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుజాత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 296 ఉన్నాయి. ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్లు - 1,31,736 మంది, పురుషుల ఓటర్లు-1,29,090 మంది, ఇతరులు - 33 మంది ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు - 2,60,859 మంది ఉన్నట్లు ఆమె తెలిపారు.

పకడ్బందీగా కులగణన : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి

జిల్లాలో కులగణను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ సంబంధిత ఎంపిడిఒలు, తహశీల్దార్‌లతో కుల గణనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కులగణన ప్రక్రియను ఫిబ్రవరి 15వ తేదీ లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీ నుంచి జిల్లాలో కులగణన ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా, పకడ్బం దీగా అమలు చేస్తున్నామని, ఇందులో ఎంపిడిఒలు కీలక పాత్ర పోషించాలన్నారు. రాష్ట్రంలో వివిధ కులాలు, ఉపకులాల గణన పూర్తి చేయడం ద్వారా సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు అమలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కులగణన ద్వారా వెల్లడయ్యే గణంకాలు డేటా ఆధారిత పాలనను మెరుగుపర్చడమే కాక రాష్ట్ర పేదరిక నిర్మూలన, ఇతర పథకాలను అందించడంలో సహాయపడతాయన్నారు. ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకూ గ్రామాల్లో గ్రామ సచివాలయ ఉద్యోగులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు, సచివాలయ ఉద్యోగులు నిర్దేశిత వాలంటీర్ల సహాయంతో ఇంటింటి కులగణన సర్వే చేపట్టాలన్నారు. కులగణన సమయంలో ఇళ్లలో అందుబాటులో లేనివారు, ఇంటింటి ప్రక్రియలో పాల్గొనలేని వారు ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకూ సంబంధితగ్రామ, వార్డు సచివాలయాల్లో తమ కుల సమాచారాన్ని నమోదు చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ నాటికి గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో తుది కుల సర్వే నివేదిక సిద్ధం అవుతుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం శ్రీకారం చుట్టిన కులగణన కార్యక్రమం జిల్లాలో శరవేగంగా సాగుతోందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారన్నారు. 4 రోజుల్లో 2 లక్షల కుటుంబాల వివరాలు సేకరించారన్నారు. కుటుంబ యజమానితో వేలిముద్ర తీసుకొని వివరాలు నమోదు చేస్తున్నారు. మండలాల స్పెషలాఫీసర్లు సంబంధిత ఎంపిడిఒలతో కులగణనపై సమీక్ష సమావేశం నిర్వహించుకోవాలని తెలిపారు. ఇప్పటికే సుమారు 18,69,478 మంది జనాభా ఉన్నట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారన్నారు. సర్వే పక్రియలో 9,850 మంది వాలంటీర్లు, 5,440 మంది సచివాలయ సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించడానికి ప్రత్యేక యాప్ రూపొందించారన్నారు. యాప్‌లో కులాల వారీగా వివరాలు పొందుపరచాలని, ఇందులో నో క్యాస్ట్ క్యాటగిరి కూడా ఉందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ముఖ్యమంత్రి పర్యటన

ఉరవకొండలో పకడ్బందీ ఏర్పాట్లు
అధికారులు, ప్రజాప్రతినిధులు బిజీబిజీ

ప్రజాశక్తి-ఉరవకొండ

నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లాకు నేడు రానున్నారు. ఉరవకొండ పట్టణంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ అసరా పథకాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 8.30 గంటలకు తాడేపల్లిలోని ఆయన నివాసం నుంచి బయలుదేరి 9 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి 9.45 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఉరవకొండకు 10.30 గంటలకు చేరుకుంటారు. అక్కడ జిల్లా నేతలు, అధికారులతో సమావేశమవుతారు. 10.55 గంటలకు సభాస్థలికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.35 వరకు అక్కడే పాల్గొంటారు. 12.45 గంటల నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు జిల్లా ముఖ్యులతో ముచ్చటిస్తారు. అనంతరం హెలిక్టాపరులోనే ఉరవకొండ నుంచి తిరుగు ప్రయాణమై మధ్యాహ్నం 2.20 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. 2.30 గంటలకు విమానంలో బయలుదేరి విజయవాడకు చేరకుంటారు.

ఏర్పాట్లలో అధికారులు.. నాయకులు బిజీబిజీ

ఉరవకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం నాడు ఉరవకొండలో పర్యటించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు బిజీబిజీ అయ్యారు. జూనియర్ కాలేజ్ మైదానంలో హెలీప్యాడ్ ఇప్పటికే సిద్ధం చేశారు. హెలిప్యాడ్ నుంచి బైపాస్ మీదుగా భారత్ పెట్రోల్ బంకు సమీపంలోని సభా స్థలి వరకు దారి పొడవునా బారికేడ్లు ఏర్పాటు చేశారు. సిఎం సభ విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్తున్నారు. సభా ప్రాంగణం వద్ద భద్రతలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సీఎం భద్రతా అధికారులు జిల్లా ఎస్పీ అన్బురాజన్‌కు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్పీ హెలీప్యాడ్ సభా ప్రాంగణం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు హెలీక్యాప్టర్ ట్రయిల్ రన్ నిర్వహించారు. హెలీపాడ్ నుంచి సభాస్థలి భారత్ పెట్రోల్ సమీపం వరకు కాన్వాయ్ ట్రయల్ రన్ చేశారు. సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలసిల రఘురాం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డి, మీటింగ్ అబ్జర్వర్ ఎంఆర్సీ రెడ్డి, పోలీస్ అధికారులు వీటిని పర్యవేక్షించారు.

సిద్ధమైన హెలీప్యాడ్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న విశ్వేశ్వరరెడ్డి, తదితరులు

ఏర్పాట్ల పరిశీలన

సీఎం సభ ఏర్పాట్లను సోమవారం నాడు సీఎం కార్యక్రమాల కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి, కలెక్టర్ గౌతమి, జేసీ కేతన్ గార్గ్, ఎస్పీ అన్బురాజన్, వైసిపి యువనేత వై.ప్రణయ్ రెడ్డి పరిశీలించారు. పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

అనంత జిల్లా ఓటర్లు

19,94,544 మంది

పురుషులు : 9,88,176-మహిళలు : 10,06,123 - థర్డ్ జెండర్స్ : 245

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా జిల్లాలో 19,94,544 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ఇందుకు సంబంధించి సోమవారం నాడు అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ఎన్నికలపై నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా తుది ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు చెప్పారు. జనవరి 22వతేదీ నాటికి ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా పురుష ఓటర్లు 9,88,176 మంది, మహిళా ఓటర్లు 10,06,123 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది ఉన్నారన్నారు. డిసెంబర్ 9వ తేదీ తర్వాత ఇప్పటికే ఫామ్-6,7,8 కలుపుకుని 15 వేలు ఈఆర్ఓ నెట్‌లో పెండింగ్ ఉన్నాయన్నారు. వచ్చిన వాటిని వచ్చినట్టుగా పరిశీలన చేసి కంటిన్యూషన్ అప్డేషన్ ప్రక్రియలో పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. పిడబ్ల్యుడి, 80 ఏళ్ళు నిండిన వారికి హోం ఓటింగ్ హక్కు కల్పించినట్లు చెప్పారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ పెట్టి పిడబ్ల్యుడి ఓటర్లు 27,817 మందికి మార్కింగ్ ఇస్తామన్నారు. ఓటర్లపై వివిధ పార్టీలు, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. కంటిన్యూ అప్డేషన్ కింద ఫామ్-6, 7, 8లకు సంబంధించి ఇంకా 15,905 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వాటిని విచారణ చేస్తామన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచరణ అనంతరం ఈఆర్ఓ నెట్ అన్ ఫ్రీజ్ అవుతుందన్నారు. 2024 జనవరి 1వతేదీ నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామన్నారు. 36,837 మంది కొత్తగా 18 -19 సంవత్సరాలు పూర్తయిన వారిని గుర్తించి ఎన్రోల్ చేయించి ఓటు హక్కు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వనాథ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యు నగర కమిటీ ఎన్నిక

అనంతపురం కలెక్టరేట్ : ఎపిడిఎస్‌యు నగర నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం రాజీవ్ కాలనీ పంచాయతీ రామయ్య కాలనీ రామకృష్ణ భవన్‌లో పిడిఎస్‌యు నగర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర ప్రధాన కార్యదర్శి కె.సాయికిరణ్, నగర అధ్యక్షుడు కే.దూద్‌పీర్, ఉపాధ్యక్షుడు డి.కళ్యాణ్, సహాయ కార్యదర్శి జి.హరీష్‌రెడ్డి, కోశాధికారి టి.మనోజ్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో

13,91,628 మంది ఓటర్లు

పురుషులు : 6,94,446,-మహిళలు : 6,97,119,-థర్డ్‌జెండర్స్ : 63

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో13,91,628 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ జనవరి 12వ తేదీన ముగియడంతో తుది ఓటరు జాబితా ప్రచురణ ప్రతిని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని విచారణలను పూర్తియిన తర్వాత జిల్లాలో 13,91,628 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో మహిళలు 6,97,119, పురుషులు 6,94,446, ట్రాన్స్ జెండర్స్ 63 మంది ఉన్నారు. నియోజకవర్గాల వారీగా చూస్తే మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో 1,06,242 మంది పురుషులు, 1,04,831 మంది మహిళలు, ఒకరు థర్డ్ జెండర్ కలిపి 2,11,074 మంది ఓటర్లు ఉన్నారు. హిందూపురం నియోజకవర్గంలో 1,23,974 మంది పురుషులు, 1,22,471 మహిళలు, 18 మంది థర్డ్ జండర్లు కలిపి మొత్తం 2,46,463 మంది, పెనుగొండ నియోజకవర్గంలో పురుషులు 1,17,310 మంది, మహిళలు1,16,369, ముగ్గురు థర్డ్ జెండర్లు కలిపి 2,33,682, పుట్టపర్తి నియోజకవర్గంలో పురుషులు 1,04,092, మహిళలు 1,05,970, థర్డ్ జెండర్లు 14 మంది కలిపి మొత్తం2,10,076, ధర్మవరం నియోజకవర్గంలో పురుషులు 1,19,086, మహిళలు 1,20,451 థర్డ్ జెండర్లు 20 మంది మొత్తం 2,39,557, కదిరి నియోజకవర్గంలో పురుషులు 1,23,742, మహిళలు 1,27,027, థర్డ్ జెండర్లు7 మందితో కలిసి మొత్తం 2,50,776 మంది ఓటర్లు ఉన్నారు. తుది ఓటరు జాబితా అన్ని పోలింగ్ కేంద్రాలు, సహాయ ఓటరు నమోదు అధికారులు, ఓటరు నమోదు అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విచారణ నిమిత్తం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇక జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. పట్టణ స్థాయిలో 367, గ్రామస్థాయిలో 1194 ఏర్పాటయ్యాయని తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి సగటున 891 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు శాయశక్తులా కషి చేశామన్నారు. ఫారం 8 దరఖాస్తులు దాదాపు 61,237 పూర్తిస్థాయి విచారణ చేశామని ఆయన చెప్పారు. ఫారం -7 ద్వారా దరఖాస్తులు 53404 పూర్తిస్థాయి విచారణ చేపట్టామన్నారు. ఫారం-6 ద్వారా దరఖాస్తులు 91,647 పూర్తిస్థాయి విచారణ చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్యతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక,
పదవీ విరమణ, జయంతి, వర్ధంతి,
శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు
అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99295

విజ్ఞప్తి ...
స్థానిక వార్తల కోసం
ప్రజాశక్తి చందా దారులుగా చేరండి.
9490099656, 9490099321
నెంబర్లను సంప్రదించండి.